Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com ఆదివారం 23 ఫిబ్రవరి 2025 సంపుటి :2 సంచిక: 151 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

### దమ్ముంటే ఏడాది పాలనపై అసెంబ్లీలో

## చర్చ చేద్దాం

- ◆తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి
- ◆యాక్సిడెంటల్ సిఎం అంటూ విమర్శలు
- ◆బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సవాల్



### విపక్షాల విమర్శలను ధీటుగా

## తిప్పికొట్టాలి



కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

నూటికినూరు శాతం

ఖచ్చితమైన సర్వే ఇది

కాంగ్రెస్ శ్రేణులు దీనిని

అవకాశంగా తసుకోవాలి

కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో

సిఎం రేవంత్ స్పష్టీకరణ

మిగతా 2 లో

హైదరాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ): బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెల్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు.

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం



మిగతా 2 లో

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

నిజామాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

రక్షణ చర్యలు లేకుండా

పనులు చేపట్టారు

బిఆర్ఎస్ వర్కింగ్

ప్రెసిడెంట్ కెటిఆర్

ముమ్మాటికీ ప్రభుత్వ

వైఫల్యమన్న హరీష్ రావు

2లో.



### నిజామాబాద్ పసుపు యార్డు సందర్శన

## రైతులు దారుణంగా మోసపోతున్నారు: కవిత

నిజామాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

నిజామాబాద్ పసుపు యార్డు ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. నిజామాబాద్ పసుపు యార్డులో.. రైతులు దారుణంగా మోసపోతున్నారని, వారం రోజులుగా ధరలు పడిపోయాయన్నారు. కేంద్రం 15 వేలు మద్దతు ధర ఇస్తామని గొప్పలు చెప్పి రైతులను మోసం చేశారని, పసుపు బోర్డు కు చట్ట బద్ధత లేదన్నారు ఎమ్మెల్సీ కవిత. పార్లమెంట్ లో బిల్లు పెట్టి .. బిల్లు పాస్ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని, పసుపు మార్కెట్ లో రైతులను బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి అని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లే ఈ పరిస్థితి అని, పసుపు కు 12 వేలు ఇస్తామని గతంలో సీఎం రేవంత్ చెప్పారన్నారు. పసుపు రైతులకు బోనస్ ఇవ్వాలని, కేంద్రం పై పసుపు 15 వేలు ధర ఇవ్వాలని పోరాటం ఉంటుందన్నారు. పసుపు బోర్డుకు చట్ట బద్ధత కల్పించాలని బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామన్నారు ఎమ్మెల్సీ కవిత.



### బిసి రిజర్వేషన్ల

## ప్రక్రియ మొదలైంది

### మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన

హైదరాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించే పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని స్పష్టం చేశారు.




మిగతా 2 లో

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

### ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా నియామకం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఊర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు.



## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

### సిఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుసుకున్న మోడీ



హైదరాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ ఆరా తీశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను రేవంత్‌రెడ్డి.. ప్రధానికి వివరించారు. సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఘటనా స్థలికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్టు ప్రధాని మోదీ.. సీఎంకు చెప్పారు. పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు టన్నెల్ వద్దకు చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం ఘటనా స్థలికి చేరుకున్నాయి. సింగరేణి నిపుణుల బృందం కూడా అక్కడికి వెళ్లనుంది. నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. అకస్మాతుగా పైకప్పు కూలింది. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నారు.

మొదటి పేజీ తరువాయి

# విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి

రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాథ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, విహెచ్, మంత్రులు భట్టి, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

**హైదరాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్-ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## దమ్ముంటే ఏడాది పాలనపై అసెంబ్లీలో

# చర్చ చేద్దాం

**హైదరాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

కాంగ్రెస్ ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు.తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలన్నారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్య్రపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర్ఖపు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్‌ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పాపం భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని.. ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ.. రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలిపారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేదకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే.. కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా.. అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రాతో రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌కు వెన్నుపోటు పొడిచారన్నారు. నీళ్ళు ఇచ్చుడు చేతకాకుంటే క్రాప్ హాలిడే ప్రకటించాలని మాజీమంత్రి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై కూడా కేటీఆర్ ÷ర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలబడుతున్నారన్నారు. రేవంత్, సంజయ్‌లు.. ఆర్ఎస్ బ్రదర్స్ అని మార్కెట్‌లో చెప్పుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బిల్డర్స్ దగ్గర స్క్వేర్ ఫీట్‌కు రేవంత్ రెడ్డి.. 150 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాహుల్, మోదీ కులంతో ప్రజలకు ఏంటి లాభం అని ప్రశ్నించారు. అమృత్ టెండర్లు, పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్స్ ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కుంగితే.. మేఘా కృష్ణారెడ్డిని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు. కృష్ణజాలల దోపిడీ విషయంలో అసెంబ్లీలో ఎండగడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## కులగణనతో బిసిల భవిష్యత్

# అంధకారం

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ప్లలె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# బిసి రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వచ్చే మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, చట్టాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9? మంది పాల్గొన్నారని, కేవలం 3.1? మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# గంజాయిరహిత రాష్ట్రంగా ఏపి

## డిజిపి హరీష్ కుమార్ వెల్లడి

**గుంటూరు,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఏపీ ప్రభుత్వం గంజాయి రవాణాపై దృష్టి పెట్టిందని అన్నారు. కృష్ణా జిల్లాలోని 4 సబ్ డివిజన్లలో ఇవాళ(శనివారం) గంజాయిని సీజ్ చేశారు. కోటి 87లక్షల 25 వేల విలువ కలిగిన గంజాయిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడారు. డ్రగ్స్ నివారణపై కొత్తగా ఈగల్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంటర్ స్టేట్ గ్యాంగ్‌లపై నిఘా పెట్టామని అన్నారు. ఒడిస్సా రాష్ట్రం నుంచి గంజాయి రవాణా అవుతుందని తెలిపారు. ఏపీలో గంజాయి సాగు పూర్తిగా నియంత్రణలోకి వచ్చిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చెప్పారు. ఏపీ నుంచి గంజాయి రవాణా జరుగుతుందని తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాలను పట్టుకుంటు న్నామని అన్నారు. గంజాయి రవాణా చేస్తున్న వాళ్ల ఆస్తులు సీజ్ చేస్తున్నామని చెప్పారు. డ్రగ్స్, గంజాయి రవాణా చేసే వాళ్లను ఈ సందర్భంగా హెచ్చరించారు. కాలేజ్‌ల వద్ద గంజాయి విక్రయిస్తున్న వారిని అరెస్టు చేస్తున్నామని అన్నారు. గంజాయి రవాణా, విక్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. సెక్యూరిటీ అడిగిన వారికి ఇస్తున్నామని అన్నారు. గిరిజనులు గంజాయి సాగు చేపట్టవద్దని అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇతర పంటల సాగుపై కూడా వారికి ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. కాలేజ్‌ల్లో యువతకు అవగాహన కల్పిస్తున్నామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

# మారిషస్ స్వాతంత్ర్యోత్సవాల అతిథిగా మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

మారిషస్ స్వాతంత్ర్యోత్సవ వేడుకల్లో ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ మేరకు ప్రధాని మోడీకి ఆహ్వానం అందింది. వచ్చే నెలలో జరిగే మారిషస్ 57వ స్వాతంత్య్ర దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ గౌరవ అతిథిగా హాజరవుతారని మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గూలమ్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు రాబోయే వేడుక సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత ప్రపంచ అధినేతల్లో మోదీ ఒకరని.. బిజీ షెడ్యూల్‌లోనూ ఆయన తమ ఆహ్వానాన్ని అంగీకరించడం గౌరవంగా భావిస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. 1968 మార్చి 12న బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన మారిషస్‌కు స్వాతంత్య్రం దక్కింది. నాటినుంచి మారిషస్ ఏటా మార్చి 12ను నేషనల్ డేగా నిర్వహించుకుంటోంది. కాగా గతేడాది భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మారిషస్ జాతీయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ మారిషస్ ఆమెకు గౌరవ డాక్టర్ ఆఫ్ సివిల్ లాను ప్రదానం చేసింది. ఇప్పుడు ప్రధాని మోడీ హజరవుతారు. ఈ రెండు దేశాల మధ్య పటిష్ట బందం ఉంది.
మహిళలకు నెలనెలా...2500 పథకం
చర్చించేందకు అవకాశం ఇవ్వండి

# నేటిఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సభను విజయవంతం చేయాలి

**తెలంగాణ వీణ న్యూస్ ఫిబ్రవరి 22 బజార్ హత్నూర్ బోథ్**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం నాడు నిర్వహించే కేంద్ర మంత్రి మరియు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సభని విజయవంతం చేయాలని సభ కార్యక్రమాల ఇంఛార్జి బద్దం లింగారెడ్డి అదిలాబాద్ ఎమ్మెల్సీ ఇంచార్జ్, గురువారెడ్డి ఎమ్మెల్సీ ఇంచార్జ్, ముస్తాపూర్ అశోక్ రాష్ట్ర నాయకులు, మరియు ఎర్నాల నగేష్ అడ్వకేట్ బార్ అసోసి యేషన్ అధ్యక్షులు మరియు ఎక్స్ దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ జీవీ రమణ రాజన్న స్టేట్ కౌన్సిల్ మెంబర్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదిలాబాద్ జిల్లాలోని జిల్లా బాధ్యులు మండల బాధ్యులు ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయగలరు.



# బాధిత కుటుంబాలాని పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**తెలంగాణ వీణ న్యూస్ ఫిబ్రవరి 22 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన దివాకర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శని వారం నాడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# ఎన్సిసి తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ ప్రసిడెంట్గా బొల్లం సునీల్

**తెలంగాణ వీణ/తార్నాక:**



నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ ప్రసిడెంట్గాబొల్లం సునీల్ నియమితులైనారు. ఈ మేరకు శనివారం ఎన్సిసి ఫౌండర్ ప్రసిడెంట్ రెవరెండ్ శ్యామ్ పాల్, నేషనల్ ప్రసిడెంట్ రెవరెండ్ స్టీఫెన్ చిట్టిబాబు, తెలంగాణ స్టేట్ ప్రసిడెంట్ బిషప్ డా. సంజయ్ ఆనంద్, జనరల్ సెక్రటరీ రెవరెండ్ బక్క ఏలియా తదితరులు సునీల్ను యూత్ వింగ్ ప్రసిడెంట్గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ తెలంగాణ యూత్ వింగ్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎన్సిసి అధినాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విజయ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు అవగహన సదస్సు

**తెలంగాణ వీణ, కాప్రా :**


విజయా హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయవాది మరియు యూ పి స్ సి అభ్యర్థులకు మార్గదర్శకుడిగా సేవలు అందిస్తున్న బాలకృష్ణ హాజరయ్ విద్యార్థులకు భవిష్యత్ విద్యా అవకాశాలు, కెరీర్ మార్గదర్శనం మరియు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించే విధానాలపై విలువైన సలహాలు,సూచనలు అందించారు . విద్యార్థులు తమ సందేహాలను స్పష్టంగా వ్యక్తపరిచి, ముఖ్య అతిథితో చర్చల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమన్ని విజయ స్కూల్ కరెస్పాండంట్ కొప్పునూరి రాజేశ్వర్, ప్రిన్సిపాల్ వెంగబాబు కోఆర్డినేటర్ బండి శివరంజని ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తగిన ప్రేరణ లభిస్తుందని , వారు తమ లక్ష్యాలను సాధించేందుకు ఈ అవగాహన సదస్సు ఉపయోగంపడుతుందని కరస్పాండెట్ కొప్పునూరి రాజేశ్వర్ అన్నారు.



# శామీర్ పేట్ కట్టమైసమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 22:**

శామీర్ పేట్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటిని శనివారం ఎన్నుకున్నారు. శామీర్ పేట్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ మ్యాకల మహేందర్ యాదవ్, వైస్ ఛైర్మన్ లుగా వల్లపు ఎల్లం, ఇర్రి వెంకట్ రెడ్డి, కోశాధికారిగా బోయిని రాజు, జనరల్ సెక్రటరిగా బత్తిని రాంచందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులుగా దొంతరబోయిన మహేష్, నీరుడి మధు, వాలసమరి శేఖర్, బట్టు మచేందర్, మాదాసు శ్రీకాంత్, పడకంటి వెంకటేష్ చారి, కుమ్మరి వెంకటేష్, బాలేకర్ సాయి, గజ్వెల్లి శ్రీరాములు, బొనుగుల పరమేష్, సోగడి చిన్న రమేష్ లు ఎన్నికయ్యారు.






# నా స్థలాన్ని అమ్మటానికి కపిల్ కు అగ్రిమెంట్ చేశాను....

స్థల యజమాని ఎన్. గిరిధర్ రావు

## అసత్య ఆరోపణలతో తన తమ్ముడు ఎన్ జనార్దన్ రావు పోలీసులను ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాడు......

**తెలంగాణ వీణ,నేరేడ్ మెట్, ఫిబ్రవరి 22 :**



నా తండ్రి నుంచి వచ్చిన ఆస్తిని ఇతరులకు విక్రయించడం జరిగిందని దీనిలో ఏ లాంటి రాజకీయ ప్రమేయం గాని, ఒత్తిడులు గాని లేవని డిఫెన్స్ కాలనీకి చెందిన నమ్మల గిరిధర్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రి ఐన ఎన్ సత్యనారాయణకు డిఫెన్స్ కాలనీలో ప్లాట్ నెంబర్ 456, 350 గజాల స్థలం ఉన్నది. 2015 సంవత్సరంలో నా తండ్రి సత్యనారాయణ అట్టి స్థలంలో 175 గజాలు నాకు గిఫ్ట్ గాను, తన సోదరుని కుమారుడు ఎన్ గుణవంతు రావు కు 175 గజాల స్థలాన్ని గిఫ్ట్ డీడ్ చేశారు. ఐతే తన సోదరుడు ఎన్.జనార్దన్ రావు తన తండ్రిని మోసం చేసి తన తండ్రి పేరు పై ఉన్న కొన్ని ఆస్తులను అప్పటికే మోసం చేసి తీసుకోవడం జరిగింది. దీనితో మనస్థాపనికి గురి ఐన తన తండ్రి తన మనుమని పై చేసిన గిఫ్ట్ డిడ్ క్యాన్సల్ చేస్తూ 2019లో నా పేరు మీద 175 గజాల స్థలాన్ని గిఫ్ట్ డిడ్ చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా నా తమ్ముడు ఆ ఇంటిని ఎలాంటి లావాదేవులు జరగకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తనకు చెందిన 175 గజాల స్థలాన్ని నేరేడ్ మెట్ మధురానగర్కు చెందిన కపిల్ కు తన స్థలాన్ని అమ్మడానికి అగ్రిమెంట్ చేయడం జరిగింది. ఇటీవల కపిల్ అగ్రిమెంట్ చేసుకున్న స్థలాన్ని ఆధీనంలోకి తీసుకునేందుకు శుభ్రపరచుకునేందుకు అక్కడికి వచ్చారు. తన స్థలంపై ఎలాంటి అధికారం లేని తన తమ్ముడు వచ్చి తప్పుడు సమాచారంతో పోలీసులకు ఫిర్యాదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడు. స్థలానికి సంబంధించిన పూర్తి పత్రాలు తనవైపు ఉన్నా, ఎలాంటి స్థల పత్రాలు లేని తన తమ్ముడికి పోలీసులు సహకరించడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తన సోదరుడు ఎన్ జనార్ధన్ రావు పై ఇటీవల తన తండ్రి ఎన్నో కేసులు పెట్టడం జరిగిందని ఆరోపించారు. పవిత్రమైన న్యాయవాద వృత్తికి కళంకం తెచ్చే రీతిలో తను వ్యవహరిస్తున్నాడని తెలిపారు. తాను ఇష్టపూర్వకంగా తన స్థలాన్ని కపిల్ గారికి విక్రయించడం జరిగిందని గిరిధర్ రావు పేర్కొన్నారు.

**తన సోదరి కోసం స్థలాన్ని కొన్నాను.... కపిల్**

తాను వ్యాపారం చేస్తూ తన కష్టాన్ని తాను నమ్ముకుంటూ కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అడుగుజాడల్లో నడుస్తూ ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ముందుకు సాగుతున్న తనపై కొంతమంది బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కపిల్ పేర్కొన్నాడు. ఇటీవల ఎన్ గిరిధర్ రావు వద్ద డిఫెన్స్ కాలనీలోతన చెల్లెలి కోసం 175 గజాల స్థలాన్ని కొనుగోలు చేసేందుకు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందన్నారు. అట్టి స్థలాన్ని శుభ్రం చేసుకునేందుకు వెళ్లిన సమయం లో గిరిధర్ రావు సోదరుడు ఎన్ జనార్ధన్ రావు వచ్చి అసత్య ఆరోపణలతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ సమయంలో అక్కడ నేను లేనప్పటికీ తనపై ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇతని పరివర్తన నచ్చక తన తండ్రి సత్యనారాయణ రావు ఆయనకు రాసిన గిఫ్ట్ డిడ్ ను కూడా క్యాన్సల్ చేసి పెద్ద కుమారుడు అయిన ఎన్.గిరిజన రావుకు 2019లో గిఫ్ట్ డీల్ చేయడం జరిగింది. అట్టి 350 గజాల స్థలంకు సంబంధించి ఎలాంటి ఆధారాలు అతని వద్ద లేకున్నా మహిళను అడ్డం పెట్టుకొని అటు పోలీసులను ఇటు తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కపిల్ పేర్కొన్నారు.

# సీఎంఆర్ఐటీ కళాశాలలో ఘనంగా వరల్డ్ స్కాట్స్ డే సంబరాలు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 22 :**

గుండ్లపోచంపల్లి పరిధిలోని కండ్లకోయలో గల సీఎంఆర్ఐటీ కళాశాలలో వరల్డ్ స్కాట్ డేను ఘనంగా నిర్వహించారు.వరల్డ్ స్కాట్ డే సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా! జంగారెడ్డి స్కాట్స్ జండాను ఎగరవేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు అంకితభావం, సేవాభావంతో పనిచేస్తారని తెలియజేశారు. స్కాట్స్ అండ్ గైడ్స్ లో చేరి మొదటి లెవెల్ కంప్లీట్ చేసిన ప్రవేశిక సర్టిఫికేటును విద్యార్థులకు అదజేశారు. ప్రిన్సిపాల్ డా!. మధుసూదన రావు గారు మాట్లాడుతూ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు క్రమశక్షణతో ఉంటారని తెలియజేశారు. అనంతరం వరల్డ్ స్కాట్స్ డే సందర్భంగా కళాశాల స్కాట్ విద్యార్థులు కండ్లకోయలోని కృష్ణ సదన్ వృద్ధాశ్రమములలో ఉన్న వృద్ధులతో గడిపి వాళ్ళను ఆటలతో అలరించి వారి యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ డిపార్టుమెంట్ల హ ఓ డి లు, డీన్ లు స్కాట్స్ అండ్ గైడ్స్ కోఆర్డినేటర్ డా! ప్రవీణ్ రెడ్డి మరియు కళాశాల విద్యారులు, స్కాట్ ట్రైనర్ విష్ణు, మరియు వృద్ధాశ్రమ సిభంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు సీఎంఆర్ ఐటీ కళాశాల మానేజ్మెంట్ కు మరియు స్కాట్ విద్యార్దులకు ధన్యవాదాలు తెలియజేశారు.







# మైనర్ బాలికపై లైంగిక దాడి

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 22 :**

మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటనపై మేడ్చల్ పోలీస్స్టేషన్లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... మేడ్చల్ మండలం డబిల్పూర్ గ్రామానికి చెందిన అఖిల్(21), గండిమైసమ్మకు చెందిన మైనర్ బాలిక(17) కొంపల్లిలో ఒక కళాశాలలో చదువుతున్నారు. ఆ బాలికను ప్రేమ పేరుతో వెంట పడ్డాడు. మాయ మాటలతో మోసం చేసి, లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయాన్ని తెలుసుకున్న బాధితురాలి కుటుంబ సభ్యులు శనివారం మేడ్చల్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. నిందితుడిని రిమాండ్కు తరలించారు.



# మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువులు

## మొత్తం 14,236 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం

**హైదరాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

# అమ్మవారికి వెండిచీర సమర్పణ

**కోనసీమ,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

ఆలమూరు మండలంలోని మూలస్థానంలోని శ్రీ ఉమామూలేశ్వరస్వామి దేవస్థానంలో ఉమాదేవి అమ్మవారికి గ్రామానికి చెందిన పేరూరి వంశీకులు, పేరూరి మహేందర్ నాథ్ దంపతులు కలిసి రూ. 3 లక్షల విలువైన 2.5 కిలోల వెండి చీర ఆభరణాన్ని శనివారం ఆలయ ఈవో ఎమ్. శివరామకృష్ణకు అందజేశారు. దీంతో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో దాతల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి వెండి చీర ఆభరణాన్ని అమ్మవారికి అలంకరింప చేశారు. అలాగే గ్రామ పెద్దలు, పలువురు నేతలు దాతలను అభినందించారు.



# కన్న తండ్రిని నడిరోడ్డుపై కత్తితో పొడిచి

# హత్య చేసిన తనయుడు

**తెలంగాణ వీణ, కుషాయిగూడ :**

కన్న తండ్రిని కొడుకు విచక్షణ రహితంగా పొడిచి హత్య చేసిన ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఈసిఐల్ లో చోటుచేసుకుంది . పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లాలపేట లో నివసించే మొగ్లి మద్యానికి బానిసై నిత్యం ఇంట్లో గొడవపడుతూ విసిగిస్తున్నాడని అతని కొడుకు సాయికుమార్ వెంబడించి ఈసిఐల్ నడిరోడ్డు పై కిరతకంగా పలుమార్లు కత్తితో పొడిచాడు, కత్తి పట్టుకొని తిరుగుతున్న సాయికుమార్ ని , పోలీసులు అదుపు లోనికి తీసుకున్నారు. రక్తపు మాడుగులో వున్న మొగ్లి ని దగ్గర లోని హాస్పటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చేందాడు , కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించారు.







# నారాయణ పాఠశాలలో అకాడమికీ ఫెయిర్

**తెలంగాణ వీణ/నాచారం:**

నారాయణ పాఠశాలలో శనివారం అకాడమికీ ఫెయిర్ జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సైబరాబాద్ కమిషనరేట్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎమ్.నాగరాజు రెడ్డి ,పాఠశాల జియం. గోపాల్ రెడ్డి, ఏ జీ ఎమ్ బాలపరమేశ్వర్ రావు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోఆర్డినేటర్స్, ఆర్ఎన్ హెడ్స్ విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా విద్యార్థులు వివిధ రకాలైన వైజ్ఞానికి ప్రదర్శనలు, విజ్ఞానశాస్త్ర పరిశోధనలు, వివిధ రకాలైన పండుగలను చేసి అందరినీ ఆకట్టుకున్నారు.ముఖ్య అతిధులు విద్యార్థులనుద్దేశించి చిన్న తనం నుండి వివిధరకాలైన ప్రయోగాలను చేసి ఎంతో అభివృద్ధి సాధించాలని సందేశాన్నిచ్చారు. ఈ అకడమిక్ ఫెయిర్ కి విద్యార్థుల తల్లిందండ్రులు కూడా వచ్చి విద్యార్థులు చేసిన ప్రయోగాలను తిలికించి వారిని ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో







# నేటి గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా

## ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

నేటి గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు గ్రూప్స్ 2 మెయిన్ పరీక్షలపై ఏపీపీఎస్సీ కీలక ప్రకటన చేసింది. ఆదివారంనిర్వహించాల్సిన పరీక్షను కొద్ది రోజుల పాటు వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఏపీపీఎస్సీ సెక్రటరీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. రోస్టర్ తప్పులను సరిచేయకుండా పరీక్ష నిర్వహణపై అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రోస్టర్ అంశంపై ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. వచ్చే నెల 11వ తేదీన మరోమారు ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టనుంది. హైకోర్టులో ఉన్న ఈ అంశంపై అఫిడవిట్ వేసేందుకు ఇంకా సమయం ఉందని అప్పటి వరకు పరీక్షలు నిర్వహించవద్దని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాగా, గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని, రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు కొద్దిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ విషయంపై అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లగా.. పరీక్షలను నిలిపి వేయడాన్ని నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రూప్-2 అభ్యర్థులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. విశాఖపట్నం, హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల్లో రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. 2023 డిసెంబరు 7వ తేదీన ఏపీపీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్ సుప్రీంకోర్టు తీర్పు, ఏపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 77కి విరుద్ధంగా ఉందని, ఈ విషయాన్ని సింగిల్ జడ్జి విస్మరించారని తెలిపారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించి, 23న జరగనున్న గ్రూపు-2 మెయిన్స్ పరీక్షను నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. అయితే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష అనంతరం అభ్యర్థుల నుంచి మరోసారి పోస్టుల ప్రాధాన్యతలు తీసుకుంటారని ఏపీపీఎస్సీ తెలిపింది. ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా రూపొందించే ముందు దీనికి సంబంధించిన పక్రియ చేపడతామని తెలిపింది. పోస్టులు, జోన్‌లపై అభ్యర్థులు ప్రాధాన్యతలు ఇవ్వాల్సి ఉంటుందని వెల్లడించింది. అలాగే న్యాయం చేస్తానని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

# చెత్తపన్ను రద్దు ఉత్తర్వులు జారీ

**అమరావతి,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

ఆంధ్రప్రదేశ్‌లో చెత్త పన్నును ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వచ్చాక? చెత్త పన్ను రద్దు చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గతేడాది డిసెంబర్ 31 నుంచి చెత్త పన్ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. తాజాగా మున్సిపల్ చట్ట సవరణ తర్వాత గెజిట్ జారీ అయింది. ఇక నుంచి ఏపీలో చెత్తపై పన్ను ఉండదు. గత ప్రభుత్వ హయాంలో చెత్తపై పన్ను వేశారు. దీనిపై కూటమి నేతలు విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారంలో ఇదే అస్త్రంగా విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వస్తే.. చెత్త పన్ను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎన్నికల హామీల్లో భాగంగా చెత్త పన్ను రద్దు చేశారు.

# నల్గొండలో బర్డ్‌ఫ్లూ..

## 7 వేల కోళ్లు పాతిపెట్టిన వైనం..

**నల్లగొండ,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

నల్గొండ జిల్లా కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో భారీ సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో బర్డ్ ఫ్లూ భయాందోళనకు గురిచేసింది. గ్రామంలోని రైతులు తాము నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వ సహాయం కోరుతున్నారు. చెరుకుపల్లి గ్రామంలోని పౌల్ట్రీ ఫారంలో గత కొన్ని రోజులుగా కోళ్లు అనారోగ్యానికి గురవుతుండగా, ఈ సమస్య మరింత తీవ్రమై సుమారు 7,000 కోళ్లు ఆకస్మికంగా మరణించాయి. ఈ ఘటనతో గ్రామస్తుల మధ్య భయాందోళనలు వ్యక్తమయ్యాయి. బర్డ్ ఫ్లూ సోకినట్టుగా అనుమానం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, రైతులు తక్షణమే స్పందించి, చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడ్చిపెట్టారు. కోళ్లు అనారోగ్యానికి గురవుతున్న విషయాన్ని గమనించిన వెంటనే రైతులు హైదరాబాద్ నుంచి నిపుణులైన వెటర్నరీ డాక్టర్లను రప్పించారు. అయితే, పలు మార్లు వైద్యం అందించినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించలేదు. రైతులు తమ కోళ్లను రక్షించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ, అనారోగ్యం మరింత తీవ్రమై కోళ్ల మరణాన్ని తలపెట్టింది.

# కృష్ణా జలాలపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

## ఏపీకి క్షమాపణ చెప్పాలన్న బిజెపి నేత

**కర్నూలు,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కృష్ణా జలాలను ఏపీ దోపిడీ చేస్తుందని రేవంత్‌రెడ్డి అనడం దారుణం అన్నారు. కర్నూలులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రజలను, రైతులను దోపిడీ దొంగలుగా చిత్రీకరించడం దారుణం అని.. ఒక సీఎంగా ఉండి ఇలా మాట్లాడడం సహేతుకమేనా అని నిలదీశారు. శ్రీశైలం డ్యామ్ నిర్మాణం ఎవరి త్యాగాలతో నిర్మించారో రేవంత్ రెడ్డికి తెలియదా అని అడిగారు. ప్రజలను మోసం చేసి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. ఏపీ తన కాళ్ల మీద నిలబడుతుంది. కేంద్రంతో సఖ్యతగా ఉంటూ నిధులు తెచ్చుకుంటున్నారు. తెలంగాణలో ఒక్క స్కీమ్ కూడా అమలు చేసే పరిస్థితి లేదు. ఏపీ, తెలంగాణ మధ్య కావాలనే జల వివాదాలు సృష్టిస్తున్నారు. రేవంత్ రెడ్డి కపట నాటకం ఆడుతున్నారు. రేవంత్ రెడ్డి బేషరతుగా ఏపీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపుతారని పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. అందుకే రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడుతున్నారా?, అయినా దేశంలో కాంగ్రెస్ పని అయిపోయింది. దేశంలో 22 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంటే కాంగ్రెస్ ఉన్న రాష్ట్రాల్లో కూడా అధికారం కోల్పోతుందని విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు.

# ఎపికి ఇద్దరు ఐపిఎస్ అధికారులు

## అంజనీకుమార్, అభిలాష్ బిస్తల రిలీవ్

**హైదరాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్తను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. ఏపీలో చేరేందుకు వీలుగా వెంటనే రిలీవ్ చేస్తున్నట్లు సీఎస్ శాంతికుమారి జీవోలో పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి రిలీవ్‌పై ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం లేఖ రాసింది. కరీంనగర్‌లో ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నందున అభిషేక్ మహంతి విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఈసీని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాశారు. రహదారి భద్రత అథారిటీ ఛైర్మన్ అంజనీకుమార్(1990), తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్(1994), కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి(2011)లు ఏపీకి వెళ్లాలని కేంద్ర హోంశాఖ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. 2014లో ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్(డీవోపీటీ)... రెండు రాష్ట్రాలకు అఖిల భారత సర్వీసు అధికారులను కేటాయించింది.

తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా...
జనరల్
NEWS
ఆదివారం 23 ఫిబ్రవరి 2025

# ఉన్నతాధికారి ఇంట్లో ముగ్గురు మృత్యువాత

## హత్యా..ఆత్మహత్యా అన్న అనుమానాలు-దర్యాప్తు చేపట్టిన పోలీసు విభాగం

**తిరువనంతపురం,ఫిబ్రవరి22 ( తెలంగాణ వీణ):**

కేంద్ర ప్రభుత్వంలో ఉన్నతహోదాలో ఉన్న ఓ అధికారి ఇంట్లో మరణాలు మిస్టరీగా మారాయి. ఆయనతో పాటు తల్లి, సోదరి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కేరళలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. మనీశ్ విజయ్ కొచ్చిలో సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆఫీసుకు నాలుగు రోజులు సెలవులు పెట్టారు. అవి పూర్తయిన తర్వాత కూడా ఆయన తిరిగి విధుల్లోకి రాలేదు. దాంతో మనీశ్‌ను కలిసేందుకు స్నేహితులు ఎర్నాకుళం జిల్లాలోని అతని క్వార్టర్స్‌కు వెళ్లి చూశారు. కానీ అక్కడికి వెళ్లగానే దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి తలుపులు తీయగా మనీశ్ ఒక గదిలో, ఆయన సోదరి షాలిని మరో గదిలో ఉరికి వేలాడుతూ కనిపించారు. వారి తల్లి వేరే గదిలో మంచంపై నిర్జీవంగా కనిపించింది. ఆ మృతదేహాన్ని తెల్లని వస్త్రంలో చుట్టి పూలు చల్లినట్లుగా ఉంది. పక్కనే వీరు ముగ్గురూ దిగిన ఫొటో ఉంది. దీంతో ఈ ఘటన అనుమానాలకు దారి తీసింది. ఆమె ముందే చనిపోయి ఉండొచ్చని, లేకపోతే ముందే చంపేసి, వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే వారు మృతి చెందినట్లు కొచ్చి పోలీస్ కమిషనర్ మీడియాకు వెల్లడించారు. ఫోరెన్సిక్ పరీక్ష తర్వాత ఈ మరణాలకు గల కారణాలు తెలుస్తాయన్నారు. అలాగే ఒక గదిలో డైరీని గుర్తించారు. విదేశాల్లో ఉన్న సోదరికి తమ మరణం గురించి సమాచారం ఇవ్వాలని, ఇంట్లో ఉన్న అన్ని పత్రాలను ఆమెకు అందించాలని కేరళ పోలీసులను ఉద్దేశించి అందులో పేర్కొన్నట్లు సమాచారం. దీంతో వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారన్న అనుమానాలు బలపడుతున్నాయి. మనీశ్ కుటుంబం స్వరాష్ట్రం ఝార్ఖండ్. ఆయన గతంలో కోళికోడ్ ఎయిర్‌పోర్ట్‌లో కస్టమ్స్ విభాగంలో పనిచేశారు. తర్వాత సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగానికి బదిలీ అయ్యారు. కొద్దినెలల నుంచి ఆయనతో పాటు తల్లి, సోదరి కూడా ఉంటున్నారు. ఇక షాలిని ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో తొలిర్యాంకు సాధించారు. ఆ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు సంబంధించిన కేసును సీబీఐ విచారిస్తోంది. ఈ కేసులో ఆమె నిందితు రాలిగా ఉన్నారు. దీంతో మనస్తాపానికి గురై వీరి కుటుంబం ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల మనీశ్ లీవ్ పెట్టింది కూడా ఆ లీగల్ కేసు పనిమీదే అని తెలుస్తోంది. దీనిపై దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు.

# శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

### సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పైకప్పు

### ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలు

### ఆస్పత్రికి తరలించి చికిత్స

### సెం రేవంత్ దిగ్భ్రాంతి...

### హుటాహుటిని ఉత్తమ్ చేరిక

**నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదే శించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగు తుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్టులలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చ



రిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదా నికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పుదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది. బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు కూడా భద్రతా చర్యల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి మరిన్ని వివరాలు రావాల్సి ఉంది. ఈ ప్రమాదానికి నిజమైన కారణం ఏంటనే దానిపై త్వరలో స్పష్టత రానుంది.

# మిర్చి రైతుల సమస్యలపై బాబు ఫోకస్

### రైతు సంఘం నేతలతో

### చంద్రబాబు చర్చ

**అమరావతి,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

మిర్చి రైతుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. చంద్రబాబుతో రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు శనివారం ఏపీ సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను మీడియాకు మన్నవ సుబ్బారావు వెల్లడించారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు తెలిపారు.సీఎం చంద్రబాబు రైతులకు సంబంధించి కొన్ని సూచనలు చేశారని అన్నారు. ఎకరాకు రూ.3 లక్షలు అవుతుందంటే సీఎం ఆశ్చర్యం వ్యక్తం చేశారని తెలిపారు. మిర్చి పంటలకు టెక్నాలజీ. వాడమని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఎలక్ట్రానిక్ కాటా ఉపయోగించమని సీఎం చెప్పారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయం అందుతుందని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకుంటాయని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జగన్ వచ్చినపుడు నిజమైన రైతులు ఆందోళన చేయలేదని చెప్పారు. కిరాయి మూకలు వచ్చి ఆందోళన చేశారని మన్నవ సుబ్బారావు పేర్కొన్నారు. అంతకుముందు మిర్చి రైతులు, యార్డు ట్రేడర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. మిర్చి రైతుల సమస్యలు, ప్రస్తుత మిర్చి ధరలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ, సహచర మార్కెటింగ్ శాఖ, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గురుతు రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, వ్యవసాయశాఖకు సంబంధించి అధికారులు, ట్రేడర్లు సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా మిర్చి ధర గత కొంతకాలంగా తగ్గుతూ వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో భేటీ అయి రాష్ట్రంలో మిర్చి రైతుల సమస్యలపై వివరించడం, దానిపై కేంద్రం వెంటనే స్పందించి రాష్ట్రంలో చిల్లి ధర పరిస్థితిపై స్పందించి.. కేంద్రం నుంచి సహాయం అందిస్తామని చెప్పడంతో ఈరోజు గుంటూరు మిర్చి యార్డు ట్రేడర్లు, మిర్చి కొనుగోలు చేసే వర్తకులతో సీఎం కీలక సమావేశం నిర్వహించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

### : కాంగ్రెస్ యూత్ నేత విక్కీ

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, విద్యా, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని బాల్కొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు విక్కీ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పట్టబద్ర ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు.



# పట్టాలు తప్పిన గూడ్స్

**భువనేశ్వర్ ,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

ఇటీవల చోటుచేసుకుంటున్న రైలు ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. రైళ్లు పట్టాలు తప్పడం, ఒకదానికి ఒకటి ఢీకొట్టడం, ట్రైన్లలో మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. టెక్నికల్ సమస్యలతో, మానవ తప్పిదాల కారణంగా కూడా రైళ్లు ప్రమాదబారినపడుతున్నాయి. తాజాగా మరో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఒడిశాలో ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో మూడు బోగీలు దెబ్బతిన్నాయి. ఈ ఘటన శుక్రవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది.

# ఫాల్కన్ ఇన్వాయిస్ కేసులో దర్యాప్తు

**హైదరాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో వేల మందిని మోసం చేసిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయడంతో విచారణ మరింత వేగవంతమైంది. హైదరాబాద్ హైటెక్ సిటీ హుడా ఎన్‌క్లేవ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించిన ఈ సంస్థ, ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో అధిక లాభాలను వాగ్దానం చేసి, రూ.1,700 కోట్ల మేర నిధులను సమీకరించింది. సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ నివేదిక ప్రకారం, ఈ సంస్థ నిర్వాహకులు దుబాయ్, మలేషియా సహా 14 షెల్ కంపెనీలకు రూ.850 కోట్లను మళ్లించినట్లు నిర్ధారణ అయ్యింది.

# ప్రొటెం స్పీకర్ గా అరవింద్ సింగ్ లవ్లీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

భారతీయ జనతా పార్టీ నేత అరవింద్ సింగ్ లవ్లీని ప్రొటెం స్పీకర్ గా లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా శనివారంనాడు నియమించారు. ఢిల్లీ అసెంబ్లీ తొలి సమావేశాలు ఈనెల 24వ తేదీ సోమవారంనాడు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశంలో మధ్యాహ్నం 2 గంటలకు స్పీకర్ ఎన్నిక నిర్వహిస్తారు. దీనికి ముందు ఉదయం 11 గంటలకు కొత్త ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం ఉంటుంది. ఢిల్లీ అసెంబ్లీ బులిటెన్ ప్రకారం, ఫిబ్రవరి 25న అసెంబ్లీని ఉద్దేశించి ఎల్జీ సక్సేనా మాట్లాడతారు. అనంతరం కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికను సభలో ప్రవేశపెడతారు. 26వ తేదీ ఉదయం 11 గంటలకు ఎల్జీ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరుగుతుంది. అనంతరం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా గురువారంనాడు ప్రమాణస్వీకారం చేసిన రేఖా గుప్తా ఆ తర్వాత కొద్ది గంటలకే తొలి క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. రెండు కీలక నిర్ణయాలు ప్రకటించారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని, అసెంబ్లీ తొలి సమావేశంలో 14 కాగ్ నివేదికలను సభలో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు.

# కుషాయిగూడలో దారుణఘటన

### తండ్రిని కత్తితో పొడిచి చంపిన తనయుడు

**హైదరాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టపగలు నడిరోడ్డుపై దారుణం చోటు చేసుకుంది. కన్న కొడుకే తండ్రిని కత్తితో పొడిచి దారుణంగా హతమార్చాడు. పోలీసుల కథనం ప్రకారం..సికింద్రాబాద్ లాలాపేటకు చెందిన ఆరెల్లి మొగిలి(45) ని అతని కుమారుడు సాయి కుమార్ (25) హత్యచేశాడు. ఇద్దరూ ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పనిచేస్తున్నారు. మొగిలి నిత్యం మద్యం తాగి ఇంట్లో గొడవ చేస్తుండటంతో సాయికుమార్ విసిగిపోయాడు. శనివారం మధ్యాహ్నం లాలాపేట నుంచి మొగిలి బస్సులో బయలుదేరగా.. అతని కుమారుడు ద్విచక్రవాహనంపై అనుసరించాడు. ఈసీఐఎల్ బస్ టెర్మినల్ వద్ద బస్సు దిగిన తండ్రిని.. తన వెంట తెచ్చుకున్న చాకుతో విచక్షణారహితగా పలుమార్లు పొడిచాడు. తీవ్రంగా గాయపడిన మొగిలిని స్థానికులు సమీపంలో ఉన్న శ్రీకర ఆసుపత్రికి తరలించగా చికత్స పొందుతూ మృతి చెందాడు. కత్తితో దాడి చేస్తున్న దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాల కారణంగానే తండ్రిపై సాయికుమార్ దాడి చేసినట్టు పోలీసులు తెలిపారు.

# టన్నెల్ ప్రాంతంలో సహాయక చర్యలు

### అక్కడే ఉండి పరిశీలిస్తున్న మంత్రులు

**నాగర్‌కర్నూల్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటు చేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రమాద స్థలిని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు.'ఉదయం 8గంటలకు కార్మికులు టన్నెల్ లోపలికి వెళ్లారు. 8.30గంటలకు బోరింగ్ మిషన్ ఆన్ చేశారు. టన్నెల్‌లో ఒకవైపు నుంచి నీరు లీకై మట్టి కుంగి పెద్ద శబ్దం వచ్చింది. టీబీఎం ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టారు. వెంటనే అప్రమత్తమై 42 మంది కార్మికులు బయటకు తీసుకొచ్చారు. బోరింగ్ మిషన్ ముందున్న 8మంది చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. 8మంది ప్రాణాలు కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం. ఉత్తరాఖండ్‌లో ఇలాంటి ఘటన జరిగితే టన్నెల్‌లో వారిని రెస్క్యూ చేసిన ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడాం. టన్నెల్‌లో చిక్కుపోయిన వారు ఉత్తర్‌ప్రదేశ్, ఝార్ఖండ్ వాసులు. వారిలో ఒక ప్రాజెక్టు ఇంజినీరు, ఫీల్డ్ ఇంజినీరు, నలుగురు కార్మికులు, జమ్మూకశ్మీర్, పంజాబ్‌కు చెందిన ఇద్దరు బోరింగ్ మిషన్ ఆపరేటర్లు ఉన్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారికి వెంటిలేషన్ ఇబ్బంది లేదు. 14 కిలోమీటర్ల లోపల ఇరుక్కు పోవడంతో వారిని బయటకు తీసుకురావడం సవాల్‌గా మారింది. రెస్క్యూ బృందాలు ఈ రాత్రికి ఘటనా స్థలికి చేరుకుంటాయని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని టిజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. శనివారం కిసాన్ నగర్ సెంటెన్స్ పాఠశాలలో జరిగిన 60వ వార్షికోత్సవంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, అందుకే విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో పలువురిని ఆకట్టుకున్నాయి.



# ఉనికిలో లేని శాఖకు మంత్రి

## 20 నెలల తరవాత గుర్తించిన ఆప్ ప్రభుత్వం

## దుమ్మెత్తి పోసిన బిజెపి

చండీఘడ్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

ఉనికిలో లేని ఒక శాఖకు పంజాబ్‌లో ఓ మంత్రి బాధ్యతలు నిర్వహించటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్న ఆప్‌ను ఇరుకున పెట్టేలా ఉంది. . ఈవిషయాన్ని 20 నెలల తర్వాత పంజాబ్ ప్రభుత్వం గుర్తించింది. దానిని సవరించేందుకు ఇచ్చిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెల్లడైంది. దీనిపై భాజపా తీవ్ర విమర్శలు గుప్పించింది.2022 మార్చిలో పంజాబ్‌లో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆప్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2023 మేలో కుల్దీప్‌సింగ్ ధలివాల్ కు రెండు శాఖలు కేటాయించింది. ఎన్ఆర్ఐ వ్యవహారాలు, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలు అప్పగించింది. 2024లో చివర్లో మరోసారి పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆమేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా దానిని సవరించింది. కుల్దీప్‌సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికి లేకపోవడం వల్ల సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తున్నట్లు అందులో పేర్కొంది. దీనిపై భాజపా విమర్శలు గుప్పించింది. పంజాబ్‌లో పాలనను ఆప్ ఒక జోక్‌గా మార్చింది. ఉనికిలో లేని శాఖకు 20 నెలలుగా ఆ మంత్రి బాధ్యతలు నిర్వర్తించారు. అలాంటి ఒక శాఖను తన మంత్రి నిర్వహిస్తున్నారనే విషయం సీఎంకు కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో ఆలోచించుకోండని మండిపడింది. ఇప్పుడు బిజెపి చేతికి ఇదో అస్త్రంగా మారింది.

# పాక్ జైలు నుంచి 22మంది మత్స్యకారుల విడుదల

లాహోర్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

పాకిస్థాన్ జైలు నుంచి 22 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. గతకొంతకాలంగా వీరు కరాచీ కారాగారంలో మగ్గుతున్నారు. వీరంతా అంతర్జాతీయ జలసంధిని దాటినందుకు అరెస్ట్ అయ్యారు. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిర్ కారాగారం నుంచి శుక్రవారం బయటకువచ్చారు. ఆ మత్స్యకారుల్ని భారత్‌కు అప్పగించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్రమంలో భారత జాలర్లకు ఈది ఫౌండేషన్ సహాయసహకారాలు అందించింది. వారు కరాచీ నుంచి లాహోర్‌కు వెళ్లడానికి కావాల్సిన రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసింది. అక్కడి నుంచి వారు భారత్‌కు రానున్నారు. ఆ సంస్థ మత్స్యకారులకు ప్రయాణఖర్చులు, కొన్ని బహుమతులు, నగదు అందించింది. ఈ సందర్భంగా భారత్-పాక్ ప్రభుత్వాలకు ఈది ఫౌండేషన్ ఛైర్మన్ ÷జైల్ ఈది ఒక అభ్యర్థన చేశారు. ఎలాంటి దురుద్దేశం లేకుండా పొరపాటున అంతర్జాతీయ జలాల సరిహద్దులు దాటుతున్న వారిపై దయతో వ్యవహరించాలని అభ్యర్థించారు. వాఘా సరిహద్దు ద్వారా పాక్ అధికారులు ఈ జాలర్లను భారత్‌కు అప్పగిస్తారు. అన్ని పక్రియలు పూర్తిచేసిన తర్వాత మన అధికారులు వారిని స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లుచేస్తారు. మత్స్యకారులు సరిహద్దులను సరిగా గుర్తించక పోవడంతో ఇరువైపులా ఈ అరెస్టులు జరుగుతున్నాయి. ఇదిలాఉంటే.. జనవరి 1న ఇరుదేశాల ఖైదీల జాబితా మార్పిడి జరిగింది. పాకిస్థాన్‌లో 266 మంది భారత ఖైదీలు ఉన్నారు. భారత జైళ్లలో మొత్తం 462 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు మన దేశ జాబితా పేర్కొంది. ఈ సందర్భంగా ఇరు దేశాలు ఈ విషయంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

# కుంభమేళాలో నడ్డా పవిత్ర స్నానం

ప్రయాగరాజ్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ముగింపు దశకు చేరుకుంది. మరో ఐదు రోజుల్లో మహాకుంభమేళా ముగియనుంది. ఈ క్రమంలో గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళాకు సామాన్య భక్తులతోపాటు ప్రముఖులు కూడా తరలివస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు ఇప్పటికే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా మహాకుంభమేళాను సందర్శించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.



G9 TV తెలుగు

తెలంగాణ వీణ

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రచురింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811

9703024024

# గ్రామాల్లో కోతుల బెడద..నగరాల్లో కుక్కల బాధ

## పిల్లలు,మహిళలు, వృద్దులు స్వేచ్ఛగా వెళ్లలేని పరిస్థితి-చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం

హైదరాబాద్,ఫిబ్రవరి22 ( తెలంగాణ వీణ):

గ్రామాల్లో కోతుల బెడద తీవ్ంగా ఉంది. పంటలను నాశనం చేస్తున్నాయి. ప్రజలమీద పడి రక్కుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు తమ ఇంటిని ఓ జైలులాగా గ్రిల్స్‌తో నిర్మించు కుంటున్నారు. స్థానిక ఎన్నికల మడావిడిలో ఇప్పుడు చాలామండి కోతుల సమస్యను తెరపైకి తెస్తున్నారు. కోతుల నిర్మూలనకు ఏం చేస్తారో చెప్పాలని అడుగు తున్నారు. అయితే అటవీ అధికారులు మాత్రం ఇన్నే ళ్లయినా కోతులను తరలించే చర్యలు చేపట్టలేదు. గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో కోతులు వాపస్ పోవాలని నినాదం ఇచ్చారు. ఆయన పోయారు తప్ప, కోతులు మాత్రం అక్కడే ఉన్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి లేదనడానికి ఇదే నిదర్శనం. అలాగే రేవంత్ సర్కార్ కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ఏనాడూ ఈ సమస్యపై కనీస విచారణ కూడా చేయలేదు. ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం..తరవాత మిన్న కుండడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. అగ్రిప్రమాదాలు, బస్సుల ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కాలువల్లో కొట్టుకు పోవడం, వీధికుక్కల బారిన పడడం వంటి అనకానేక ప్రమాదాల సందర్భంగా జరుగుతున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి. ప్రమాదాలు జరగ్గానే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం, మళ్లీ మరచి పోవడం..జరుగుతోంది. యథారాజా తథా ప్రజ అన్న చందంగా అధికారుల తీరు ఉంటోంది. అధికారులు అప్పటికప్పుడు హడావిడి చేయడం తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో గ్యాస్ లీక్ ప్రమాదాలు కూడా ఈ కోవలోకే వస్తాయి. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో కుక్కల గుంపులు అనేకమందిని బలి తీసుకున్నాయి. ఉదయం ఒంటరిగా వెళ్లలేని పరస్థితి ఉంది. నగరంలో దాదాపు 4 లక్షల 61 వేల కుక్కలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే వీటికి తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా మరో ఐదు లక్షలు ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉంటాయని తెలుస్తోంది. ఇందులో జర్మన్ షెఫర్డ్, డాబర్మెన్ లాంటిలాంటి భయంకరమైన కుక్కలు కూడా ఉన్నాయి. ఈ కుక్కలన్నీ వీధుల్లో తిరుగుతూ.. సామాన్య ప్రజలకు భయ భ్రాంతులను కలిగిస్తున్నాయి. అలాగే కుక్కల దాడితో ప్రమాదాలు జరుగతున్న ఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు చేస్తున్న ఖర్చు వల్ల ప్రభుత్వ ఖాజానా గుల్ల అవుతోందే తప్ప లక్ష్యం నెరవేరడం లేదని హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కె. కాశీనాథ్ గతంలో అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు. కుక్కలు పరుగెత్తుకుని వస్తున్న సందర్భాల్లో టూవీలర్‌పై పోతూ కిందపడి దెబ్బలు తాకిన వారు, ప్రమాదాలకు గురయిన వారు అనేకులు ఉన్నారు. అలాగే నడకదారిలో ఇవి అడ్డగించి కరుస్తున్న కేసులు అనేకం ఉన్నాయన్నారు. పిల్లలు వీధుల్లో లేదా పార్కుల్లో స్వేచ్ఛగా ఆడుకునే పరిస్థితి నగరంలో లేదు. మహిళలు, వృద్దులు ధైర్యంగా రోడ్డుపై అడుగు పెట్టకుండా కుక్కలు అడ్డుకుంటు న్నాయి. ఇకపోతే వీధికుక్కలకు తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా రోడ్లపైనే మలమూత్రాలు పోయడం వల్ల వీధులు ఖరాబు అవుతున్నాయని, వాటిని క్లీన్ చేయడం పారిశుద్ధ్య సిబ్బందికి కూడా సమస్యగా ఉంది. కుక్కల పెంపకందారులు నిబంధనలు పాటించకుండా రోడ్లపైనే వాటిని మలమూత్రాలకు వది లేస్తున్నారు. పెట్ డాగ్స్‌కు లైసెన్స్ తప్పనిసరి చేసి,నిబంధనల మేరకు పెంచుతున్నారా లేదా అన్నది కూడా చూడాల్సి ఉంది. కుక్కల కోసం నగర శివార్లలో సషెల్టర్లు ఏర్పాటు చేసి, స్టెరిలైజ్ చేయడం వల్ల మంచి ఫలితాలతో పాటు డాగ్ లవర్స్‌కు కూడా వాటిని రక్షించుకునే అవకాశం ఉంటుంది. నగరంలో ఉన్న వీధికుక్కల్లో 75 శాతం కుక్కలు అంటే 3 లక్షల20 వేల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేశామని బల్దియా వెటర్నరీ ఆఫీసర్లు చెబుతున్నారు. నగరంలో వీధి కుక్కలు, కోతుల సమస్యను పరిష్కరిం చేందుకు తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో కుక్క కరిచి ఓ బాలుడు చనిపోతే.. ఆ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కేవలం సారీ చెప్పి చేతులు దులుపుకుందని పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఆనాడు ఆరోపించారు. కనీస సానుభూతి చూపని రాక్షస ప్రభుత్వం ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు కనీస చర్యలకు ఆయన కూడా ఉపక్రమించడం లేదు.

# మారని ఎయిర్ ఇండియా తీరు

## విరిగిన సీట్లో గంటన్నర ప్రయాణించా-కేంద్రమంత్రి చౌహాన్ అసహనం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తీరుపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మండిపడ్డారు. టాటాల చేతికి వచ్చినా పనితీరులో మార్పు రాలేదని అన్నారు. ఇంత అద్వానంగా ఉంటుందని ఊహించలేక పోతున్నానని అన్నారు. ఇటీవల భోపాల్ నుంచి దిల్లీకి ప్రయాణించిన సందర్భం లో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యా నించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగు పడతాయని అనుకున్నానని.. కానీ అది తన అపోహేనని అర్థమయ్యిందని మంత్రి అసహనం వ్యక్తంచేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా.. ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించిందని..ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టంలేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నర పాటు కూర్చొని ప్రయాణించానని తెలిపారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్



స్పందిస్తూ.. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. 1932లో టాటా గ్రూప్ టాటా ఎయిర్ సర్వీసెస్ పేరుతో ఎయిర్ ఇండియాను స్థాపించగా.. స్వాతంత్య్రం÷-ర వచ్చాక 1953లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థను జాతీయం చేశారు. సుమారు 69 ఏళ్ల తర్వాత 2022లో ప్రభుత్వం విమానయాన సంస్థ ఎయిరిండియాను టాటా గ్రూప్‌నకు అధికారికంగా అప్పగించింది.

# లిఫ్ట్‌లో ఇరుక్కుని చికిత్స పొందుతున్న బాలుడు మృతి

## కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు..

హైదరాబాద్,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్ లిఫ్టులో ఇరుక్కుపోయిన బాలుడు మృతి చెందాడు. శుక్రవారం అపార్ట్‌మెంట్ లిఫ్టుకి, గోడకి మధ్య ఇరుక్కుపోయి.. రెండున్నర గంటలపాటు నరకయాతన అనుభవించిన ఆరేళ్ల బాలుడిని బయటకు తీసి నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ప్రాణాలు కోల్పోయాడు. ఆగాపుర గోడేకిఖబర్ ప్రాంతానికి చెందిన అజయ్‌కుమార్ కుమారుడు అర్ణవ్(6).. శుక్రవారం మధ్యాహ్నం తాతతో కలిసి రెడ్‌హిల్స్ శాంతినగర్ పార్కు ఎదురుగా ఉన్న మఫర్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్ 3వ అంతస్తులో నివసిస్తున్న మేనత్త వద్దకు వెళ్లాడు. తాత చేతిలో లగేజీ ఉండటంతో బాలుడు చొరవ తీసుకుని లిఫ్టు గ్రిల్స్ తెరిచి ముందుగా లోపలికి వెళ్లాడు. తాత లగేజీ పెట్టేలోపే లిఫ్టు ఒక్కసారిగా పైకి వెళుతుండటంతో భయంతో బయటికి వచ్చేందుకు ప్రయత్నించి విఫల మయ్యాడు. ఈ క్రమంలో లిఫ్టుకు, గోడకు మధ్యలో బాలుడు ఇరుక్కు పోగా..కదిలే వీల్లేని పరిస్థితుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌కు, మొదటి అంతస్తుకు మధ్య లిఫ్టు ఆగిపోయింది. అర్ణవ్ హాహాకారాలు, మనవడిని రక్షించం డంటూ తాత వేసిన కేకలతో అపార్ట్‌మెంట్‌వాసులు అప్రమత్తమయ్యారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. నాంపల్లి ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ హుటాహుటిన అక్కడికి చేరు కోవడంతోపాటు డీఆర్ఎఫ్, అగ్ని మాపక బృందాలను, 108 అంబులెన్స్‌ను రప్పించి సహాయక చర్యలు చేపట్టారు. తొలుత గ్యాస్‌కటర్‌తో లిఫ్టు గ్రిల్స్‌ను తొలగించే ప్రయత్నం చేసినా.. బాలుడి క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చివరికి లిఫ్టు గోడలను బద్దలుకొట్టారు. దాదాపు 90 నిమిషాలు శ్రమించి అతికష్టమ్మీద బాలుడిని బయటికి తీశారు. నడుము, కడుపు భాగానికి తీవ్ర గాయాలై.. అపస్మారకస్థితికి చేరిన బాలుడికి 108 వైద్య బృందం ఆక్సిజన్ అందించి..అనంతరం నిలోఫర్ ఆసుపత్రికి తరలించింది. ఐసీయూలో చికిత్స పొందుతూ బాలుడు శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. బాలుడిని బతికించేందుకు తీవ్రంగా శ్రమించినట్లు వైద్య బృందం తెలిపింది. మధ్యాహ్నం 12.30 గంటలకు బాలుడు మృతి చెందినట్లు వెల్లడించింది. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. రోదనలు మిన్నంటాయి. అపార్ట్‌మెంట్ వాసులు కూడా తీవ్రం కలత చెందారు.

# బెంగళూరులో దారుణ ఘటన

## మాటుల కలిపి మహిళపై నలుగురు అత్యాచారం-ఫిర్యాదుతో నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

బెంగళూరు,ఫిబ్రవరి22( తెలంగాణ వీణ):

బెంగళూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. కోరమంగళ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ హోటల్‌లో 33 ఏళ్ల మహిళపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం జ్యోతి నివాస్ కాలేజీ జంక్షన్ వద్ద తాను వేచి ఉండగా.. దాదాపు 20 ఏళ్ల వయసు ఉన్న నలుగురు యువకులు వచ్చి తనతో మాటలు కలిపారని.. ఆ తర్వాత స్నేహంగా మెలిగి డిన్నర్‌కు ఆహ్వానించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు వెల్లడించారు. డిన్నర్ పూర్తయ్యాక ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి.. ఓ ప్రైవేటు హోటల్ టెర్రాస్‌పైకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టి నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం గురించి ఎవరికీ చెప్పొద్దని ఆమెను బెదిరించి.. శుక్రవారం ఉదయం 6గంటలకు విడిచిపెట్టారని పేర్కొన్నారు. ఉదయం ఇంటికి చేరుకున్నాక జరిగిన దారుణం గురించి భర్తకు వివరించగా.. పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై డిప్యూటీ కమిషనర్ సారా ఫాతిమా మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం 7.30 -8గంటల సమయంలో ఈ ఘటనపై తమకు సమాచారం అందిందన్నారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నలుగురు నిందితులను అరెస్టు చేసి.. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు.



# ఆర్సీబీ వరుస విజయాలకు చెక్

## ముంబై ఇండియన్స్ ఉత్కంఠ భరిత విజయం

డబ్ల్యూపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) వరుస విజయాలకు బ్రేక్ పడింది. ఒక్కరోజు విరామం తర్వాత శుక్రవారం ప్రారంభమైన లీగ్ మ్యాచ్ లో ఆర్సీబీపై 4 వికెట్లతో ముంబై ఇండియన్స్ ఉత్కంఠ భరిత విజయం సాధించింది. బెంగళూరులో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 167 పరుగులు చేసింది. ఎలీసా పెర్రీ విధ్వంసకర ఫిఫ్టీ (43 బంతుల్లో 81, 11 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటింది. అమన్ జ్యోత్ కౌర్ ఆల్ రౌండ్ షో (34 నాటౌట్, 3-22)తో సత్తా చాటడంతో టార్గెట్ ను 19.5 ఓవర్లలో ఆరు వికెట్లకు 170 పరుగులు చేసి పూర్తి చేసింది. బౌలర్లలో జార్జియా వారెహమ్ మూడు వికెట్లతో సత్తా చాటింది. ఆల్ రౌండర్ గా రెండు విభాగాల్లో రాణించిన అమన్ జ్యోత్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. శనివారం మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో యూపీ వారియర్జ్ తలపడతారు. బ్యాటింగ్ ఫస్ట్ చేసిన ఆర్సీబీకీ మంచి ఆరంభం దక్కలేదు. 48 పరుగులకే ఓపెనర్లు స్మృతి మంధాన , డాని వ్యాట్ వికెట్లను కోల్పోయింది. ఈ దశలో పించ్ హిట్టర్ గా బరిలోకి దిగిన పెర్రీ.. ఆద్యంతం బౌండరీలతో ఆకట్టుకుంది. 11 ఫోర్లు, 2 సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లను ఓ ఆటాడుకుంది. దీంతో 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. పెర్రీతో పాటు రిచా ఘోష్ (28) ఫర్వాలేదనిపించగా, మిగతా బ్యాటర్లు అంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. తాను ఉన్నంత వరకు స్కోరు బోర్డును పరుగులెత్తించిన పెర్రీ.. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ ఐదో బంతికి ఔటయ్యింది. బౌలర్లలో షబ్నిం ఇస్మయిల్, నాట్ స్కివర్ బ్రంట్, హీలీ మాథ్యూస్, సంస్కృతి గుప్తా తలో వికెట్ సాధించారు. కీలకమైన మ్యాచ్ లో ముంబై కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ (38 బంతుల్లో 50, 8 ఫోర్లు, 1 సిక్సర్) రాణించింది. ఓపెనర్లు యస్తిక భాటిక, హీలీ మథ్యూస్ విఫలమైనా బ్రంట్ (21 బంతుల్లో 42, 9 ఫోర్లు) తో కలిసి జట్టును నడిపించింది. ఆరంభంలో యాంకర్ రోల్ పోషించిన హర్మన్.. స్ట్రైక్ ఎక్కువగా బ్రంట్ కి ఇచ్చింది. దీంతో బ్రంట్ వేగంగా ఆడి బౌలర్లపై ఒత్తిడి పెంచింది. తను ఔటయ్యాక గేర్ మార్చి 36 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. అయితే టార్గెట్ కు సమీపంచిన దశలో కీపర్ క్యాచ్ ఇచ్చి అనూహ్యంగా హర్మన్ ఔటయ్యింది. ఈ దశలో అమన్ జ్యోత్ చివరికంటా నిలిచి జట్టును విజయ తీరాలకు చేర్చింది. స్లో ఓవర్ రేట్ కారణంగా చివరి ఓవర్లో ఒక ఫీల్డర్ సర్కిల్ లోపలే ఉండటం కూడా ముంబైకి కలిసొచ్చింది. బౌలర్లలో కిమ్ గార్త్ కు రెండు, ఏక్తా బిస్త్ కు ఒక వికెట్ లభించింది.



# సోఫీ ఖాన్ తో ధావన్ చెట్టా పట్టాల్

భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ తాజాగా మిస్టరీ విమెన్ తో తారాస పడ్డాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ధావన్.. తాజాగా భారత్, బంగ్లాదేశ్ తో మ్యాచ్ కు హాజరయ్యాడు. భారత ప్లేయర్లను కలిసి, పేరుపేరునా పలకరించి ఉత్సాహంగా గడిపాడు. అనంతరం వీఐపీ బాక్స్ నుంచి మ్యాచ్ ను వీక్షించాడు. అయితే అతనితోపాటు విదేశీ యువతి ఉండటంపై చాలా గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలోనే ఆమెతో కలిసి చాలాసార్లు ధావన్ కనిపించాడని తెలుస్తోంది.ఐర్లాండ్ కు చెందిన సోఫీ ఖాన్ ఆమె పేరని తెలుస్తోంది. అయితే వీరిద్దరి రిలేషన్ పై మాత్రం ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ లేదు. 39 ఏళ్ల ధావన్ కు ఇప్పటికే పెళ్లై, విడాకులయ్యాయి. ఆస్ట్రేలియాకు చెందిన ఆయేషా ముఖర్జీని పెళ్లాడగా, ఈ జంటకు జోరావర్ అనే బాలుడున్నాడు. అయితే ధావన్ కంటే పదేళ్లు పెద్దదైన ఆయేషాకిది రెండో వివాహం కావడం విశేషం. మొదటి భర్తతో ఆమెకు ఇద్దరు కూతుర్లున్నారు. విడాకుల అనంతరం తన కొడుకుని కలవలేకపోతున్నట్లు సోషల్ మీడియాలో చాలాసార్లు ధావన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాజాగా సోఫీతో బహిరంగంగా చెట్టాపట్టాలు వేసుకోవడంపై సోషల్ మీడియాలో అభిమానులు నానా రకాలుగా పోస్టులు చేస్తున్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని మూడోసారి సాధించాలని భావించిన భారత్ కు ఆదిలోనే ఎదురుదెబ్బ తాకింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. అతడు లేని లోటు పూరించలేనదని, ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని ధావన్ కొనియాడాడు. అతను దూరం కావడంతో భారత విజయవకాశాలపై గండి పడినట్లు వ్యాఖ్యానించాడు. అయితే బుమ్రా దూరమైన వేళ, యువ పేసర్లు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించాడు. వెటరన్ పేసర్ మహ్మద్ షమీకి తోడుగా హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్ లను టీమిండియా కోసం ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ తో తొలి వారంలో జరిగిన వన్డే సిరీస్ లో అరంగేట్రం చేసిన హర్షిత్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ఏకంగా అతడిని మెగాటోర్నీకి ఎంపిక చేశారు. బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ ద్వారా తొలి ఐసీసీ టోర్నీ ఆడిన హర్షిత్ .. మూడు వికెట్లతో సత్తా చాటాడు. హర్షితో లోని అగ్రెసివ్ నెస్ తనకు బాగా నచ్చిందని, తనో వికెట్ టేకింగ్ బౌలరని కొనియాడాడు. ఇంగ్లాండ్ సిరీస్ లో నిరూపించుకుని జట్టులోకి వచ్చిన అతడు, అదరగొడుతున్నాడని వ్యాఖ్యానించాడు. ఈ టోర్నీలో తను సత్తా చాటిన భారత్ కు ఒక ఎక్స్ ఫ్యాక్టర్ రూపంలో తను ఉపయోగపడగలడని వ్యాఖ్యానించాడు. ఇక మెగా టోర్నీలో బంగ్లాదేశ్ తో తొలి మ్యాచ్ ఆడిన ఇండియా.. ఆరు వికెట్లతో ఘన విజయం సాధించింది. రెండో మ్యాచ్ లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఆదివారం దుబాయ్ వేదికగా లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఇక తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ చేతిలో చిత్తుగా ఓడిన పాక్.. ఒత్తిడిలో ఉంది. భారత్ చేతిలోనూ ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.



# పాకిస్థాన్ గడ్డపై భారత జాతీయ గీతం!

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమైంది. ఈ టోర్నీలోని అగ్రశ్రేణి జట్లైన ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ హోరాహోరీగా తలపడుతున్నాయి. లాహోర్ లోని గడాఫీ స్టేడియం వేదికగా ఈ పోరు సాగుతోంది. ఈ మ్యాచ్ లో ఎలాగైనా గెలిచి అడుగు ముందుకు వేయాలని ఇరు జట్లు పట్టుదలతో ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్ టాస్ సమయంలో ఓ చిన్న తప్పిదం జరిగింది. సాధారణంగా మైదానంలో ఆడుతోన్న మ్యాచ్ ప్లేయర్లు.. ఆట ప్రారంభానికి ముందు తమ దేశ జాతీయ గీతాన్ని ఆలపించడం సంప్రదాయం. అదే సమయంలో ఆయా దేశాల జాతీయ గీతాన్ని బ్యాక్ గ్రౌండ్ లోనూ ప్లే చేస్తుంటారు. కానీ ఆసీస్ - ఇంగ్లాండ్ మ్యాచ్ లో అనుకోకుండా భారత జాతీయ గీతాన్ని ప్లే చేసేశారు. మొదట ఇంగ్లాండ్ జాతీయ గీతాన్ని ప్లే చేయగా.. అనంతరం ఇండియన్ నేషనల్ యాంథమ్ ను ప్లే చేశారు. కానీ ఆ వెంటనే సెకన్ల వ్యవధిలో మళ్లీ ఆస్ట్రేలియా నేషనల్ యాంథమ్ ను ప్లే చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో నెటిజన్లు పాక్ గడ్డపై భారత జాతీయ గీతం అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా,ఈ మ్యాచ్ లో భాగంగా ముందుగా టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ఇంగ్లాండ్ బ్యాటింగ్ కు దిగింది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ జట్టు 11 ఓవర్ల సమయానికి 2 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది.

**ఆస్ట్రేలియా తుది జట్టు :**మ్యాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లబుషేన్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కేరీ, గ్లెన్ మాక్స్వెల్, బెన్ ద్వారిషూస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్

**ఇంగ్లాండ్ తుది జట్టు :**ఫిలిప్ సాల్ట్, బెన్ డకెట్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ (కెప్టెన్), లియామ్ లివింగ్ స్టోన్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, అదిల్ రషీద్, మార్క్ వుడ్

## క్రీజులో కుదురుకుంటే ఈజీగా సెంచరీ

## రోహిత్?పై మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్? కామెంట్స్

2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్?కు దుబాయ్ వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్? నేపథ్యంలో కెప్టెన్? రోహిత్ శర్మపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల ఇంగ్లాండ్?తో సిరీస్?లో ఫామ్?లోకి వచ్చిన హిట్?మ్యాన్ బంగ్లాదేశ్?తో మ్యాచ్?లో దూకుడుగా ఆడి ఆకట్టుకున్నాడు. దీంతో రోహిత్?పై మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్? ఇంట్రెస్టింగ్ స్టేట్?మెంట్ ఇచ్చాడు. రోహిత్ తన ఫామ్?ను కొనసాగించాలని, అతడు క్రీజులో కుదురుకుంటే ఈజీగా సెంచరీ బాదేయగలడని అన్నాడు.'రోహిత్ శర్మ తన ఫామ్‌ను కొనసాగిస్తే కేవలం 60 బంతుల్లోనే సెంచరీ బాదేస్తాడు. అతడి ఆటతీరు అలా ఉంటుంది. ఒక్కసారి క్రీజులో కుదురుకున్నాడంటే అంతే ఇక. కేవలం ఫోర్లు, సిక్స్‌లతోనే పరుగుల వరద పారిస్తాడు. షార్ట్ పిచ్ బంతులను ఆడటంలో అతడు అత్యుత్తమం. అలాగే 145-150 కి.మీ. వేగంతో వచ్చే బంతిని కూడా ఈజీగా ఆడేస్తాడు. చాలా తేలికగా హుక్ చేసి బౌండరీగా మారుస్తాడు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించే ప్లేయర్. రోహిత్?తోపాటు విరాట్ కోహ్లికి ఫామ్‌తో సంబంధమే లేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మరీ ముఖ్యంగా వన్డేల్లో వారిద్దరూ మ్యాచ్ విన్నర్లు. రోహిత్ ఇబ్బంది పడుతూనే పరుగులు చేస్తున్నాడు. అదే కాస్త కుదురుకుంటే ప్రత్యర్థికి మరింత ప్రమాదమే' అని యువీ పేర్కొన్నాడు. 'ప్రస్తుత టీమ్‌ఇండియాలో ప్రతి ఆటగాడు అద్భుతమైన ప్లేయర్ అని అనడంలో అనుమానమే లేదు. ముఖ్యంగా విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జట్టు విజయాల్లో గత రెండు దశాబ్దాలుగా ప్రభావం చూపిస్తున్నారు. ఒకవేళ వాళ్లిద్దరు త్వరగా ఔటయ్యారంటే టీమ్‌ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఆందోళన పరిస్థితి ఉంటుంది. అలా అని మిగతా ఆటగాళ్లు సరిగ్గా ఆడరని కాదు"పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ పెవిలియన్ చేరినా, మా జట్టులోనూ ఇలాంటి పరిస్థితే ఉంటుంది. ప్రత్యర్థి బౌలర్లకు అప్పుడు మరింత ఉత్సాహం వస్తుంది. రోహిత్, విరాట్‌ను వీలైనంత తొందరగా ఔట్ చేయగలిగితేనే పాక్‌కు అడ్వాంటేజ్' అని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్ హక్ వ్యాఖ్యానించాడు.




# కెప్టెన్? రోహిత్ శర్మపై భారీ అంచనాలు



# బెన్ డకెట్ కళ్లు చెదిరే సెంచరీ

## ఆస్ట్రేలియా ముందు 352 పరుగుల లక్ష్యం



ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతోన్న మ్యాచ్ లో ఇంగ్లాండ్ అదిరే దూకుడు ప్రదర్శన చేసింది. బెన్ డకెట్ (143 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్ ల సాయంతో 165) సెంచరీ తోడవ్వడంతో ఆస్ట్రేలియా ముందు ఏకంగా 352 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. బెన్ డకెట్ తో పాటు జో రూట్ (78 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 68 పరుగులు) కూడా మంచిగా రాణించి అర్ధ శతకంతో మెరిశాడు. చివర్లో లియామ్ లివింగ్ స్టోన్(14), జోఫ్రా ఆర్చర్ (21) పర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో బెన్ ద్వార్ షూయిస్ 3 వికెట్లు పడగొట్టగా.. అడం జంపా, మార్నస్ లబుషేన్ తలో రెండు వికెట్లు తీశారు. గ్లెన్ మ్యాక్స్ వెల్ ఓ వికెట్ దక్కించుకున్నాడు.



# ఛావాకు మోడీ ప్రశంసలు

## సంతోషాన్ని వెల్లడించిన నటుడు విక్కీ కౌశల్



విక్కీకౌశల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఛావా' పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించడంపై నటుడు విక్కీ కౌశల్ ఆనందం వ్యక్తంచేశారు. తమ చిత్రాన్ని ప్రశంసించిన ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. సంతోషంతో మాటలు రావడం లేదని తెలుపుతూ ఇన్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఒక చారిత్రక గౌరవం. గౌరవనీయులైన ప్రధాని నరేంద్రమోదీ ఛావాను ప్రశంసించడం, ఛత్రపతి శంభాజీ మహరాజ్ త్యాగాన్ని కీర్తించడం గర్వించదగిన గొప్ప క్షణం అని పేర్కొన్నార 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఛావా' చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారు. హిందీ సినిమాతో పాటు మరాఠీ చిత్రాల స్థాయిని పెంచడంలో మహారాష్ట్ర, ముంబయి కీలకపాత్ర పోషించింది. కొత్త సినిమా 'ఛావా' ప్రస్తుతం అంతటా ఆదరణ సొంతం చేసుకుంది. శివాజీ సావంత్ మరాఠీ నవల వల్లే ఈ శంభాజీ మహరాజ్ వీరత్వాన్ని చిత్ర రూపంలో పరిచయం చేయడం సాధ్యమైందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందిన చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. శంభాజీ కథలో కీలకమైన ఔరంగజేబు పాత్రను అక్షయ్ ఖన్నా పోషించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చి విశేష ఆదరణను సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ యాక్టింగ్‌కు సినీ ప్రముఖులు సైతం ఫిదా అవుతున్నారు. విక్కీ అద్భుతంగా నటించారంటూ ప్రశంసిస్తున్నారు. విడుదలైన తొలి వారంలో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా వసూలుచేసినట్లు విశ్లేషకుల అంచనా.

# ఈడీ తీరుపై మండిపడ్డ దర్శకుడు శంకరన్

## ఆస్తుల అటాచ్‌మెంట్

## అక్రమమని వెల్లడి

కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు శంకర్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'ఎంథిరన్' సినిమాకు సంబంధించి నమోదైన కాపీరైట్ ఉల్లంఘన కేసులో శంకర్‌కు చెందిన దాదాపు రూ.10 కోట్ల విలువైన మూడు స్థిరాస్తులను ఈడీ అటాచ్ చేయడంపై ఆయన మౌనం వీడారు. ఈడీ చర్యలపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కోర్టు తీర్పును పక్కనపెట్టి ఈడీ ఇలాంటి చర్యలకు పాల్పడటం తనని ఎంతగానో బాధించిందని ఆయన పేర్కొన్నారు. చెన్నై జోనల్ కార్యాలయం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీసుకున్న చర్యలను ఉద్దేశించి పలు విషయాలను ప్రేక్షకుల దృష్టికి తీసుకురావాలనుకుంటున్నా. 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించి నిరాధారమైన ఆరోపణలను ఆధారంగా చూపించి నాకు సంబంధించిన మూడు స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేశారు. ఈ చర్య న్యాయపరమైన వాస్తవాలను తప్పుదోవ పట్టించడమే కాకుండా చట్ట ప్రక్రియ దుర్వినియోగాన్ని సూచిస్తుంది. 'ఎంథిరన్' కాపీరైట్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు క్షుణ్ణంగా విచారణ జరిపి తీర్పునిచ్చిన విషయాన్ని హైలైట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాక్ష్యాధారాలు, ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించిన అసలైన హక్కులు తనకే ఉన్నాయంటూ అరూర్ తమిళనాథన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసుపై ఇప్పటికే న్యాయస్థానం తీర్పునిచ్చినప్పటికీ, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని ఈవిధంగా ఈడీ నా ఆస్తులను అటాచ్ చేసింది. కాపీరైట్ ఉల్లంఘన అనేది జరగలేదని న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి ఇలా చర్యలు తీసుకోవడం నన్నెంతో బాధించింది' అని ఆయన పేర్కొన్నారు. తన కథ 'జిగుబా'ను కాపీ కొట్టి శంకర్ 'ఎంథిరన్' సినిమా తెరకెక్కించారంటూ అరూర్ తమిళనాథన్ అనే వ్యక్తి 2011లో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శంకర్ కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, ఈ కేసు విషయమై ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) నివేదిక కూడా శంకర్‌కు వ్యతిరేకంగా వచ్చింది. జిగుబా కథకు, రోబో సినిమాకు మధ్య చాలా పోలికలు ఉన్నాయని తెలిపింది. శంకర్ కాపీరైట్ చట్టంలోని సెక్షన్ 63ని ఉల్లంఘించినట్లు ఆ వివరాల ఆధారంగా ఈడీ స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది.




# ఓదెల-2లో నాగసాధుగా తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2 ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. సూపర్‌నాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి. మధు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా ఒక నాగ సాధువు పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే.. ఓదెల గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి నాగ సాధువు అయిన తమన్నా ఎలా రక్షిస్తుంది అనే కథాంశంతో ఈ సినిమా రాబోతుంది. ఇక టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే శివ భక్తి గీతం గుస్ బంప్స్ తెప్పించేలా ఉండగా.. తమన్నా యొక్క నాగ సాధువు లుక్, ఆమె తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి.



# హిచ్‌కాక్ రెండో ఎడిసన్ ప్రారంభించిన చిరు

ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ,ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 18న ఈ పుస్తకం ఫస్ట్ కాపీ విడుదలై, పుస్తకాలన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ సెకండ్ ఎడిషన్ తీసుకొచ్చారు. దీనిని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి



కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... 'హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవి పాడి మరిన్ని సంకల్పించాలి' అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్ లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు. అలాగే సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ కూడా ముందుమాట రాశారు.

# చిరంజీవి హీరోగా నాని చిత్ర నిర్మాణం

## కోర్ట్ సినిమా అద్భుతంగా ఉంటుందని వెల్లడి

చిరంజీవి కథానాయకుడిగా నాని ఓ సినిమా నిర్మించనున్నారు. 'దసరా' ఫేం శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన నానితో 'ప్యారడైజ్'సినిమా చేస్తున్నారు. ఆ సినిమా పూర్తయ్యాక చిరంజీవి సినిమా మొదలుపెట్టే అవకాశం ఉందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి నిర్మాతగా నాని ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది చిత్రీకరణ ప్రారంభించుకోనుందని నాని స్వయంగా వెల్లడించారు. శుక్రవారం జరిగిన 'కోర్ట్' సినిమా కార్యక్రమంలో నాని మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రియదర్శి ప్రధాన పాత్రలో రామ్ జగదీశ్ దర్శకుడిగా నాని సమర్పణలో 'కోర్ట్' సినిమా తెరకెక్కింది. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా. ఈ నేపథ్యంలో నాని ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఫస్ట్ హియరింగ్ విత్ మీడియా పేరుతో ఓ కార్యక్రమం ఏర్పాటు చేసి సినిమా విశేషాలు చెప్పుకొచ్చారు.'అందమైన ప్రేమకథ.. బలమైన డ్రామా.. గొప్ప సందేశం.. అన్నీ ఉన్న చిత్రం 'కోర్ట్: ది స్టేట్ వర్సెస్ నోబడీ'. దీని విషయంలో నేను అందరికీ ఓ మాట ఇస్తున్నా. సినిమా పూర్తయ్యే సరికి థియేటర్లలో ఉన్న ప్రతి ఒక్కరూ కచ్చితంగా లేచి నిలబడి చప్పట్లు కొడతారని నమ్ముతున్నానని అన్నారు కథానాయకుడు నాని. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీశ్ తెరకెక్కించారు. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. శివాజి, సాయికుమార్, హర్ష వర్ధన్, రోహిణి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాలో స్పృశించిన అంశం చాలా సున్నితమైనది. ఇలాంటి కథలు చెప్పేటప్పుడు చిన్న ఒత్తు, పొల్లు కూడా పక్కకు పోకూడదు. అందుకే దర్శకుడు జగదీశ్ దీనికోసం చాలా రీసెర్చ్ చేశాడు. అలాగే హర్ష - శ్రీదేవి నటన.. వాళ్ల అందమైన ప్రేమకథ అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా పూర్తయ్యే సరికి తప్పకుండా అందరికీ పోక్సో చట్టం గురించి ఓ అవగాహన వస్తుంది. ఇది తప్పకుండా పెద్ద బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని వాస్తవ సంఘటనల్ని.. దాని తాలూకూ కేసుల్ని ఆధారం చేసుకుని ఫిక్షనల్‌గా ఈ చిత్ర కథను అల్లుకున్నాం. నాని నిర్మాణంలో చేయడం వల్ల ఇది మరింత ఎక్కువ మందికి చేరువ చేసే అవకాశం దొరికింది. పోక్సో చట్టానికి సంబంధించిన ఓ సున్నిత అంశాన్ని ఈ సినిమాలో చర్చించనున్నామని అన్నారు దర్శకుడు రామ్ జగదీశ్. నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ.. నాకు కోర్టు రూం డ్రామా చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ కథ విన్నప్పుడు అందరికీ స్ఫూర్తినిచ్చే సినిమా అవుతుందనిపించింది. దీన్ని చూశాక తప్పకుండా న్యాయ వ్యవస్థపైనా.. న్యాయవాదులపైనా గౌరవం రెట్టింపవుతుందని నమ్ముతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్ష్ రోషన్, దీప్తి గంటా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

sPublished and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written